# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

గురువారం 27-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 85 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083





## పంచాయతీ పోరుకు సై

- 31 జిల్లాల్లోని 564 మండలాల్లో 12,728 పంచాయతీల్లో ఎన్నికలు
- వచ్చే నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్
- రేపు తొలి విడతకు నోటిఫికేషన్ జారీ... అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఏ దశకు ఆ దశ ఎన్నిక జరగగానే కౌంటింగ్ మొదలు.. ఫలితాల ప్రకటన
- బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు.. పత్రాలపై నోటా గుర్తు.. అమల్లోకి ఎన్నికల కోడ్
- నోటిఫికేషన్‌ను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదిని

## మహానగర విస్తరణకు కీలక అడుగు




- 27 పురపాలికల విలీనం ఆమోదం
- పట్టణ సేవలలో ఏకీకరణ దిశగా ప్రభుత్వం
- జీహెచ్ఎంసీలో భూగర్భ విద్యుత్ వ్యవస్థకు భారీ నిధులు
- సౌర-పంప్డ్ విద్యుత్ కొనుగోళ్లకు పచ్చజెండా
- సర్కారీ కనెక్షన్ల కోసం ప్రత్యేక విద్యుత్ సంస్థ
- పంప్డ్ విద్యుత్ కేంద్రాలకు భారీ అనుమతులు
- కొత్త విద్యా-క్రీడా సంస్థలకు భూకేటాయింపులు

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాదును దేశంలోనే అతిపెద్ద మహానగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం భారీ నిర్ణయం తీసుకుంది. శివారు ప్రాంతాల్లోని 27 పురపాలికలు, కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కలపాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విలీనంతో నగర విస్తీర్ణం 625 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 1,983 చదరపు కిలోమీటర్లకు పెరగనుండగా, జనాభా 1.45 కోట్ల నుంచి 1.69 కోట్లకు పెరుగనుంది. ఈ విలీనం ద్వారా పన్నులు, మౌలిక సదుపాయాలు, పట్టణ పరిపాలనలో ఏకరీతి విధానం అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. విలీనం అనంతరం గ్రేటర్‌ను ఎన్ని మున్సిపల్ సంస్థలుగా


- మిగతా 2వ పేజీలో




## ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు పోయాయి

- అయోధ్య శ్రీరామ్‌లల్లా ఆలయంలో ధ్వజారోహణం
- ఆలయ శిఖరంపై కాషాయ జెండా ఆవిష్కరించిన మోడీ
- ఎన్నో ఏళ్ల సంకల్పం నెరవేరిందన్న మోడీ

అయోధ్య రామమందిరంపై కాషాయ జెండాను ప్రధాని మోడీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ఎన్నో ఏళ్ల సంకల్పం ఈరోజు నెరవేరిందని తెలిపారు. ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు మానిపోయాయని చెప్పుకొచ్చారు. రామమందిర నిర్మాణం కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రతి భక్తుడికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఎప్పుడైనా సత్యమే గెలుస్తుందని.. నేడు నిలబెట్టిన ధర్మ ధ్వజము.. పేదరికం, బాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి.. వివక్షతను వదిలించుకోవడానికి మనకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఈ కాషాయ జెండా హిందూ నాగరికత పునరుజ్జీవనాన్ని సూచిస్తుందని.. అంతేకాకుండా సంవత్సరాల గాయం కూడా మానిపోతుందని పేర్కొన్నారు.




లో


## నన్ను సవాల్ చేయాలని చూడొద్దు

- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ
- తనతో రాజకీయంగా పోరాడే శక్తి బీజేపీకి లేదని వ్యాఖ్య
- బెంగాల్‌లో తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యం కాదన్న మమతా బెనర్జీ

## పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ కు లక్ష టన్నుల బియ్యం

- పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు ఇంత పెద్ద మొత్తంలో బియ్యం రవాణా ఇదే తొలిసారి
- పాక్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటున్న యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం
- ఇటీవల జరిగిన ఒప్పందాలను అమలు చేసే దిశగా పాకిస్థాన్, బంగ్లాదేశ్


2లో




## బీఆర్ఎస్ హయాంలో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌లో అక్రమాలు

- పారదర్శకతతో కొత్త ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీ తీసుకొచ్చాం
- కాలుష్య రహిత హైదరాబాద్ లక్ష్యం
- పరిశ్రమలను- వెలుపలికి మార్చే యోచన భట్టి

## డీసీసీ నియామకంపై నల్లగొండ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం

- పున్నా కైలాష్‌కు పదవి ఎలా? మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నలు
- సీఎంకు ఫిర్యాదు లేఖ పంపిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బీసీ వర్గాల అసంతృప్తితో పార్టీ అంతర్గతంగా ఉద్రిక్తత





## కాంగ్రెస్ అంటేనే కుట్రలు, కూల్చివేతలు

- టెర్రరిస్టులకన్నా కాంగ్రెసోళ్లు దుర్మార్గులంటూ హరీశ్‌రావు ధ్వజం
- మిడ్‌మానేరుపై ఇసుక మాఫియాపేల్చేసిన చెక్‌డ్యామ్ పరిశీలన
- దీనివెనుక కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపణ

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ అంటేనే కుట్రలు, కుతంత్రాలు, కూల్చివేతలని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యం ఏలుతోందని.. టెర్రరిస్టులకన్నా కాంగ్రెసోళ్లు దుర్మార్గులని దుయ్యబట్టారు. రైతులకు అవసరమైన చెక్‌డ్యాంలు, హైదరాబాద్‌లో హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూల్చడం తప్ప కాంగ్రెస్‌కు కట్టడం తెలియదని ఎద్దేవా చేశారు.

## సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహకం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నజరానా
- మాట ఇస్తే... తప్పేప్రసక్తే లేదని వెల్లడి
- ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని మాట తప్పిన బీఆర్ఎస్
- కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు
- నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే





# ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు పోయాయి

ఈరోజు దేశం, ప్రపంచం మొత్తం రామనామస్మరణతో మార్మోగుతుందని తెలిపారు. ప్రతి రామ భక్తుని హృదయం సంతోషంగా ఉందని చెప్పారు. శతాబ్దాల బాధ తొలగడంతో భక్తులంతా చాలా సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 500 సంత్సరాలుగా వెలుగుతున్న ఆ త్యాగానికి నేటితో పరిపూర్ణత వచ్చిందని చెప్పుకొచ్చారు. దేశం పురోగతి సాధించాలంటే.. మన గుర్తింపు గురించి మనం గర్వపడాలన్నారు. మన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మన మనస్సులో ముద్రించిన బానిస మనస్తత్వాన్ని వదిలించుకోవాలని కోరారు. మనకు స్వేచ్ఛ లభించింది కానీ న్యూనతా భావాల నుంచి కాదన్నారు. అంతకముందు అయోధ్య శ్రీరామ్‌లల్లా ఆలయంలో జరిగిన ధ్వజారోహణం కార్యక్రమంలో ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. "ధ్వజ్ ఆరోహణ్" కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# నన్ను సవాల్ చేయాలని చూడొద్దు

పశ్చిమ బెంగాల్‌లో తనను సవాల్ చేసే ప్రయత్నం చేయవద్దని బీజేపీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరిక జారీ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనతో రాజకీయంగా పోరాడే శక్తి బీజేపీకి లేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. బెంగాల్‌లో తనకు సవాల్ విసిరేందుకు ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా బీజేపీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, అది బీజేపీ కమిషన్‌గా మారిందని ఆరోపించారు. బీహార్‌లో బీజేపీ వ్యూహాలను అక్కడి ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ కారణంగానే బీహార్ ఎన్నికల ఫలితాలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా వచ్చాయని అభిప్రాయపడ్డారు. అక్రమంగా దేశంలో ఉంటున్న బంగ్లాదేశీయులను తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమైతే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నట్లు వారు అంగీకరిస్తున్నారా అని నిలదీశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటరు జాబితా వెలువడ్డాక ఈసీ, బీజేపీ సృష్టించిన గందరగోళాన్ని ప్రజలే గుర్తిస్తారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రెండు మూడు సంవత్సరాలు నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె స్పష్టం చేశారు.

# పంచాయతీ పోరుకు సై

హైదరాబాద్: పల్లెల్లో పంచాయతీ పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లోని 564 మండలాల్లో 12,728 గ్రామ పంచాయతీల్లోని 12,728 సర్పంచ్, 1,12,242 వార్డు సభ్యుల స్థానాలకు (32 జీపీలు, 292 వార్డులు మినహా) మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చేనెల 11న తొలి, 14న రెండో, 17న మూడో విడత జరగనున్న ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణీకుముదిని మంగళవారం నోటిఫికేషన్ జారీచేశారు. ఏ దశకు ఆ దశ ఎన్నిక ముగియగానే అదే రోజు సాయంత్రం సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్లు లెక్కించాక విజేతలను ప్రకటించనున్నారు. ఈ షెడ్యూల్ జారీతోనే 31 గ్రామీణ జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమల్లోకి వచ్చిందని ఆమె తెలియజేశారు. ఈ ఎన్నికలను బ్యాలెట్ పేపర్లతో నిర్వహిస్తుండగా, బ్యాలెట్ పత్రాల్లో 'నోటా' ('నన్ ఆఫ్ద అబౌవ్) గుర్తును కూడా ముద్రించనున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డా.జి.సృజన, అదనపు డీజీపీ మహేశ్ భగవత్, ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరందంలతో కలిసి రాణీకుముదిని నోటిఫికేషన్ విడుదల చేశారు. హైకోర్టులో ఉన్న వివిధ కేసుల్లో స్టే విధించిన కారణంగా ములుగు జిల్లాలోని మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని కుర్మపల్లి, రామచంద్రాపూర్ పంచాయతీలు, ఖమ్మం జిల్లా ఎన్కూరు మండంలోని 4 జీపీలు, పెనుబల్లి మండలంలోని ఒక గ్రామపంచాయతీకి, అలాగే వీటిలోని మొత్తం 292 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించడంలేదని కమిషనర్ రాణీకుముదిని తెలిపారు. గత సెప్టెంబర్ 29న ఐదు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ విడుదల చేసిన షెడ్యూల్‌ను నిలుపుదల చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల కోసం రీనోటిఫికేషన్ విడుదల చేస్తున్నామన్నారు. అన్ని జిల్లాల్లో ఎన్నికల పరిశీలకులను నియమించామని, ఎన్నికల ఉల్లంఘనలపై వారు ఎప్పటికప్పుడు తమకు నివేదికలు పంపిస్తారని చెప్పారు. పంచాయతీ ఎన్నికల కోసం ఈసారి కొత్తగా 'గ్రీవెన్స్ మాడ్యూల్'ను ఏర్పాటు చేశామని, త్వరలో అందుబాటులోకి తెస్తున్న యాప్ ద్వారా ఫిర్యాదులు, అభ్యంతరాలు వంటివి స్వీకరిస్తామన్నారు. ఈ ఎన్నికల నిమిత్తం ఎస్ఈసీ కార్యాలయంలో 9240021456 నంబర్‌తో కాల్‌సెంటర్ కూడా ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

**నామినేషన్లకు మూడు రోజులు**

గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సవరించిన రిజర్వేషన్లను ప్రభుత్వం తమకు సమర్పించిందని రాణీ కుముదిని తెలిపారు. దీంతో పంచాయతీలకు రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్, జిల్లాలు%-%గ్రామపంచాయతీల వారీగా రిజర్వేషన్లు తదితర అంశాలను గెజిట్‌లలో ప్రచురించినట్టు చెప్పారు. గ్రామీణ స్థానిక సంస్థల పోస్టులకు ఖాళీలు ఏర్పడడంతో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌లో అక్రమాలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎలాంటి స్పష్టమైన విధానం లేకుండా, కేబినెట్ అనుమతి కూడా లేకుండా కొందరికే ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు ఇచ్చారని, ఆ వివరాలన్నింటిని త్వరలో ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పూర్తి పారదర్శకతతో కొత్త ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. పరిశ్రమలను %ూ==% వెలుపలికి తరలించడం, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడం, ప్రజలపై అదనపు పన్ను భారాన్ని పెట్టకుండానే ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూర్చడం ఈ కొత్త పాలసీ ప్రధాన లక్ష్యాలు అని వివరించారు. 50 శాతం %ూ=% రేటుతో అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఈ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. నాచారం, మౌలాలి, కూకట్పల్లి, బాలానగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు ఒకప్పుడు నగరానికి వెలుపల ఉండేవని, పరిశ్రమల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వాలు అక్కడ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేశాయని ఆయన గుర్తుచేశారు. కానీ నగరం విస్తరించడంతో ఇప్పుడు ఇవన్నీ నగర మధ్యలోకి వచ్చాయనే చెప్పారు. దీంతో ఈ ప్రాంతాలు రెడ్ మరియు ఆరెంజ్ జోన్లుగా మారాయని, కోర్టులు కూడా పరిశ్రమలను తరలించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు. ఎవరినీ బలవంతంగా బయటకు పంపే ఉద్దేశ్యం లేనందున, పరిశ్రమలు స్వచ్ఛందంగా కన్వర్షన్ చేసుకునే అవకాశమే ఈ పాలసీ ఉద్దేశమని భట్టి విక్రమార్క అన్నారు. ప్రస్తుతం ఈ పార్కుల చుట్టూ లక్షలాది ఇళ్లు నిర్మాణం అయ్యాయని, ఇక్కడే పరిశ్రమలు కొనసాగితే ఢిల్లీలా హైదరాబాద్‌లో కూడా పాఠశాలలు, కార్యాలయాలకు కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటించే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకూడదనే సంకల్పంతోనే, పారదర్శకంగా మరియు సమగ్రంగా ఈ కొత్త పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం లభించి, పేదల కోసం



సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు.

# మహానగర విస్తరణకు కీలక అడుగు




విభజించాలనే విషయం ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతం ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు కొత్త డిస్కం ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ, తాగునీటి ప్రాజెక్టులు, మెట్రో నీటి శాఖ వంటి ప్రభుత్వ కనెక్షన్లన్నీ ఈ కొత్త సంస్థ పరిధిలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై ఏ ప్రతిపాదనలూ లేవని మంత్రులు స్పష్టం చేశారు.

**పునరుత్పాదక విద్యుత్ కొనుగోళ్లకు అనుమతి**

మంత్రివర్గం క్రింది నిర్ణయాలు తీసుకుంది:

3,000 మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు

2,000 మెగావాట్ల పంప్డ్ విద్యుత్ కొనుగోలు

ఈ రెండు కొనుగోళ్లు ఐదేళ్ల ఒప్పందాలతో అమలు కానున్నాయి. అదనంగా 10,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అవసరమైన భూమి, నీటి కేటాయింపులు ప్రభుత్వమే చేపడుతుంది.

**రాష్ట్రంలో కొత్త విద్యుత్ కేంద్రాల పరిశీలన**

రామగుండం, పాల్వంచ, మక్తల్ ప్రాంతాల్లో చెరో 800 మెగావాట్ల ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో జరిగే అవకాశాలు పరిశీలనలో ఉన్నాయి. జెన్కో%-%ఎన్టీపీసీ మధ్య ఖర్చుల తేడాపై పూర్తి విశ్లేషణ చేయాలని కేబినెట్ ఆదేశించింది.

**భూగర్భ విద్యుత్ లైన్లకు భారీ నిధులు**

జీహెచ్ఎంసీ పరిధిలో రూ.14,725 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యుత్ లైన్లు మాత్రమే కాక, టీ%-%ఫైబర్, ప్రైవేట్ కేబుల్ నెట్‌వర్క్‌లను కూడా భూగర్భానికి తరలించే ప్రణాళిక ఇది. నగరాన్ని మూడు విద్యుత్ విభాగాలుగా విభజించి ఈ పనులు చేపట్టనున్నారు.

**విద్యా, క్రీడా సంస్థలకు భూకేటాయింపులు**

దుమ్ముగూడెంలో ఎస్సీ-ఎస్టీ-బీసీ వసతి విద్యాలయం కోసం 20.28 ఎకరాలు

**ములుగులో క్రీడా పాఠశాల కోసం 40 ఎకరాలు**

జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి చేసిన సాంకేతిక కేంద్రం అదనంగా 6 ఐటీఐల్లో అధునాతన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు

కేబినెట్ వీటికి అంగీకారం తెలిపింది.

**లీకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

మంత్రివర్గ నిర్ణయాలు బహిర్గతం చేసే వ్యక్తులు ఎవరివారైనా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.

# సైన్యంలో మతం ప్రబలదు సుప్రీంకోర్టు కఠిన హెచ్చరిక

**తోటి జవాన్ల భావాలకు విఘాతం అనిపిస్తే ఉపేక్ష ఉండదు**

**మతపరమైన కార్యక్రమాల్ని బహిష్కరించిన అధికారికి తొలగింపు చట్టబద్ధమే**

**అధికారి పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఖండన**

న్యూఢిల్లీ: దేశ రక్షణ బాధ్యతలు నిర్వహించే సైన్యంలో వ్యక్తిగత మత భావాల పేరుతో విధులు తప్పించుకునే అవకాశమేదీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రెజిమెంట్ నిర్వహించే మతపరమైన కార్యక్రమాలకు హాజరు కాకుండా, "నా విశ్వాసం వేరు, ఆ కార్యక్రమంలో పాల్గొనను'' అని మొండిగా నిలిచిన క్రైస్తవ ఆర్మీ అధికారిపై తీసుకున్న చర్యను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల బాగ్చిలతో కూడిన ధర్మాసనం కఠిన వ్యాఖ్యలు చేస్తూ, "సైన్యం అనేది లౌకికత్వానికి ప్రతీక. అక్కడ వ్యక్తిగత మత గర్వం ప్రదర్శించే స్వేచ్ఛ లేదు. తోటి సైనికుల మనోభావాలను గౌరవించడం ప్రతి అధికారిని బంధించే బాధ్యత. ఇలాంటి వ్యక్తులను ఒక్క నిమిషం కూడా సహించకూడదు'' అని ఘాటుగా తెలిపింది.

**క్రమశిక్షణకు విరుద్ధం౹ కోర్టు ఘాటు వ్యాఖ్య**

సైన్యంలో క్రమశిక్షణ అత్యున్నత ప్రాధాన్యం. దళంలోని ఐకమత్యం, పరస్పర గౌరవం ముఖ్యమైనవి. ఈ నేపథ్యంలో మతపరమైన పరేడ్‌లకు నిరాకరించిన ఆఫీసర్ శామ్యూల్ కమలేషన్ చర్యను లి"సాదాసీదా తప్పు కాదు, తీవ్రమైన క్రమశిక్షణా ల???నం''లిలిగా కోర్టు అభివర్ణించింది. పిటిషనర్ తరపు న్యాయవాది, "ఈ నిర్ణయం తప్పుడు సందేశం ఇస్తుంది" అని వాదించగా, సీజేఐ వెంటనే స్పందిస్తూ, "అది కాదు%ొ% ఇటువంటి వ్యవహారాలకు గట్టి గుణపాఠమవ్వాలి. సైన్యంలో క్రమశిక్షణకు రాజీ లేదు'' అని స్పష్టం చేశారు.

# డీసీసీ నియామకంపై నల్లగొండ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం

**పున్నా కైలాష్‌కు పదవి ఎలా? మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నలు**

**సీఎంకు ఫిర్యాదు లేఖ పంపిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**బీసీ వర్గాల అసంతృప్తితో పార్టీ అంతర్గతంగా ఉద్రిక్తత**



నల్లగొండ: జిల్లా కాంగ్రెస్ లో డీసీసీ నియామకంపై తీవ్ర ఉద్రిక్తతలు రేగాయి. ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా పున్నా కైలాష్‌ను నియమించడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గట్టి అభ్యంతరం వ్యక్తం చేయడంతో సంఘటన రాజకీయ కలకలం సృష్టించింది. పున్నా కైలాష్ తన మీద, తన కుటుంబంపై అసభ్య భాషలో మాట్లాడాడని ఆరోపించిన మంత్రి కోమటిరెడ్డి, "ఇలాంటి వ్యక్తికి బాధ్యత ఎలా ఇస్తారు?" అని ప్రశ్నించారు. డీసీసీ పదవి నుంచి అతనిని తొలగించి, అర్హత కలిగిన మరో నాయకుడిని నియమించాలని సూచించారు. అంతేకాక, పున్నా కైలాష్‌పై పోలీసులు కేసు నమోదు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు సమాచారం.

**బీసీ వర్గాల ఆగ్రహం : కోమటిరెడ్డి పై తీవ్ర అసంతృప్తి**

ఇక పార్టీ బీసీ వర్గాలు మాత్రం మంత్రి కోమటిరెడ్డి వైఖరిపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నాయి. ఒక బీసీ నాయకుడు జిల్లా అధ్యక్షుడిగా ఎదగడాన్ని కోమటిరెడ్డి సహించలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సీఎంపై గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి తమ్ముడిని ముందుగా ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని కూడా బీసీ వర్గాలు కోరుతున్నాయి.

**కోమటిరెడ్డి అన్నదమ్ములపై మళ్లీ విమర్శల వెల్లువ**

జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యవహారం మరోసారి చర్చకు వస్తోంది. తమకు నచ్చని నాయకులు ఎదగకుండా అడ్డుకోవడం, పదవులు దక్కకుండా కుట్రలు చేయడం, బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వ్యతిరేక వర్గాల నుంచే రానున్నాయి. గతంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విషయంలో కూడా కోమటిరెడ్డి బ్రదర్స్ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అగ్రకుల అహంభావంతో వ్యవహరిస్తున్నారని కొంతమంది నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**డీసీసీ వివాదం .. ఏం నిర్ణయిస్తుందో హైకమాండ్ పైనే చూపులు**

డీసీసీ అధ్యక్షుడి నియామకం చుట్టూ మొదలైన ఈ ఘర్షణ ఇప్పుడు నల్లగొండ కాంగ్రెస్‌లో పెద్ద రాజకీయ చర్చగా మారింది. పార్టీ హైకమాండ్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో, డీసీసీ పదవిపై ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ కు లక్ష టన్నుల బియ్యం

పాకిస్థాన్ ప్రభుత్వం బంగ్లాదేశ్‌కు లక్ష టన్నుల బియ్యం ఎగుమతి చేయనుంది. ఇంత పెద్ద మొత్తంలో బియ్యం రవాణా చేయడం ఇదే మొదటిసారి. ఈ మేరకు గత వారమే టెండర్ జారీ అయింది. షేక్ హసీనా ప్రధానిగా ఉన్న సమయంలో బంగ్లాదేశ్... భారత్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగించింది. అయితే, మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ సంబంధాలు పెంచుకుంటోంది. ఇటీవల జరిగిన సదస్సుల్లో రెండు దేశాలు పలు అంశాలపై ఒప్పందాలు చేసుకున్నాయి. వాటిని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు దాదాపు రెండు లక్షల టన్నుల బియ్యం ఎగుమతికి ఒప్పందం కుదిరిందని సమాచారం. మొదటి దశలో 50 వేల టన్నుల బియ్యం బంగ్లాదేశ్‌కు వెళ్లనుంది. ఇటీవల ఢాకాలో జరిగిన సదస్సులో పాకిస్థాన్, బంగ్లాదేశ్ పలు ఒప్పందాలు చేసుకున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, పరిశ్రమలు, వ్యవసాయం, రవాణా తదితర రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకరించాయి. వాణిజ్య విస్తరణ కోసం కరాచీ పోర్టు ట్రస్ట్‌ను వినియోగించుకోవడానికి అవకాశం కల్పిస్తామని బంగ్లాదేశ్‌కు పాకిస్థాన్ హామీ ఇచ్చింది.

# కాంగ్రెస్ అంటేనే కుట్రలు, కూల్చివేతలు

ఎద్దపల్లి జిల్లా గుంపుల%-%కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల మధ్య మానేరుపై గత శుక్రవారం రాత్రి దుండగులు పేల్చేసిన చెక్‌డ్యామ్‌ను హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు మంగళవారం పరిశీలించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ మానేరుపై రూ. 24 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను పేల్చేసిన ఇసుక మాఫియా వెనుక కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. గతంలో పెద్దపల్లి మండలం భోజన్నపేట శివారులోని హుస్సేనిమియావాగు చెక్‌డ్యామ్‌ను కాంగ్రెస్ నేతలు జిలెటిన్ స్టిక్స్‌తో పేల్చేసేందుకు యత్నించగా రైతులు పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు. అయినా ఎవరిపైనా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అప్పుడే దోషులను శిక్షించి ఉంటే గుంపుల చెక్‌డ్యామ్‌కు ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. కరీంనగర్ ఎల్ఎండీ గేట్లు ఎత్తినప్పుడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా కూలిపోని చెక్‌డ్యామ్.. నాణ్యత లోపంతో కూలిపోయిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, ఒకవేళ నాణ్యత లోపంతో కూలిపోతే చెక్‌డ్యామ్ నిర్మించిన కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని, దోషులను పట్టుకొని రూ. 24 కోట్లు రికవరీ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్, దాసరి మనోహర్‌రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్, పార్టీ నేతలు పాల్గొన్నారు. మహిళలకు చీరలు ఇచ్చిసీఎం ఓట్లడుగుతున్నారు

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ - (టీఆర్టీఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఎన్నికలు










**- 2010 కంటే ముందు నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి**

**- టి ఆర్ టి ఎఫ్ 80 వసంతాల విద్యాసదస్సును విజయవంతం చేయాలి**

**- టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**

**- టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు ఏకగ్రీవంగా ఎన్నిక**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ జెడ్పిహెచ్ఎస్ వెంకంపేట పాఠశాలలో జరిగిన (టీఆర్టీఎఫ్) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ... ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నిబంధనను సవరించడానికి అందుకుగాను ఎన్సిటిఈ నిబంధనలను సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, టెట్ అంశంపై ఇప్పటికే టిఆర్టిఎఫ్ సంఘ పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. టిఆర్టిఎఫ్ సంఘం జాతీయ స్థాయిలో కూడా ఐఫియా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని, డిసెంబర్ 11న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ లోపునే కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. 1944 లో ఉమ్మడి రాష్ట్రంలో ఏపీటీఎఫ్ గా స్థాపించబడి, రాష్ట్ర అవతరణ అనంతరం టిఆర్టిఎఫ్ గా గుర్తింపు పొందిన, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వ సంఘంగా ఉపాధ్యాయ, విద్యారంగసేవలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, సమస్యల పరిష్కారాలు, జీవోలు సాధించిన సంఘంగా 80 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా 80 వసంతాల అభ్యుదయోత్సవం పేరిట డిసెంబర్ 21 వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యాసదస్సును ఘనంగా నిర్వహించనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సిపిఎస్ ఒక దుర్మార్గమైన విధానమని దేశవ్యాప్తంగా దీన్ని రద్దుకు పోరాటాలే శరణ్యం అని పేర్కొన్నారు. ఈ. హెచ్. ఎస్. పథకం అమలులోకి తీసుకొచ్చి నగదురహిత వైద్యాన్ని అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డి.ఏ. ను ఈ నెలాఖరుకల్లా ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను త్వరగా తెప్పించుకుని నూతన పీఆర్సీ అమలుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం వచ్చే సంవత్సరం నుండి అమలు చేయడానికి సన్నద్ధమవుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పరిచి విధివిధానాలపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగితే సత్ఫలితాలను సాధించగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లా పరిషత్ జిపిఎఫ్ ఖాతాలకు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా వడ్డీ జమ కాలేదని, ఈ కారణంగా ఉపాధ్యాయుల జిపిఎఫ్ స్లిప్స్ అందుబాటులో లేవని, దీర్ఘకాలిక అవసర నిమిత్తం పార్ట్ ఫైనల్ తీసుకునే ఉపాధ్యాయులకు ఇది శరాఘాతంలా మారుతుందని పేర్కొన్నారు.

**టీఆర్టీఎఫ్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక:**

సమావేశ అనంతరం టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోయన్న గారి నారాయణ లను మరోమారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా పోతుగంటి రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా శాస్త్రుల శ్యామ్ సుందర్ శర్మ, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి స్వాతి, ఇల్లందుల మానస, మామిడాల రమేష్, బైరి రవీందర్, నర్సింగోదు భాస్కర్,కార్యదర్శులుగా నామ్ శ్రీలత, ఎం పద్మజ, ఎర్రోళ్ల రాజు టి. వకుళ, మ్యాన సంధ్యారాణి, ఓరగంటి భాస్కరాచారి, భూక్య సతీష్, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఆసాని అనిల్ రెడ్డి, గుగులోతు రమేష్, గంధ్యడపు శ్రీనివాస్, మహేషుని లక్ష్మీనారాయణ, గోలి రాధకిషన్, గాజెంగి విష్ణు , వికృర్తి హనుమాన్లు గౌడ్, పేరుక వెంకటేశ్వరరావు, పులి ప్రవీణ్ కుమార్,బానోతు వర్జున్, బూట్ల శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకి శీలా ప్రభాకర్ రావు ఎన్నిక ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ లు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి, టీఆర్టీఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకి శీల ప్రభాకర్ రావు, రాష్ట్ర బాధ్యులు రెంటాల రమణారెడ్డి, ఆసాని అనిల్ రెడ్డి, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, శ్యాం సుందర్ శర్మ, గోలి రాధాకిషన్, పోతుగంటి రమేష్, టిఆర్టిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడాల రమేష్, ముత్తయ్యగారి నాగరాజు, గుగులోత్ నాయక్, చిట్టంపల్లి బాలకిషన్, మహేశుని లక్ష్మీనారాయణ, బూట్ల శ్రీనివాస్, ఓరగంటి భాస్కరాచారి, పులి ప్రవీణ్ కుమార్, భూక్య సతీష్, పేరుక వెంకటేశ్వరరావు, బూట్ల శ్రీనివాస్, గుడికాడి కొమురయ్య, శనిగరం బాలరాజు, శనిగరం రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సుమిత్ర జూనియర్ కళాశాల చేర్యాల నందు కరుక తిరుపతి రెడ్డి సహకారంతో అధ్య కంటి హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్. ఆధ్వర్యంలో 120మంది విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది. కంటి పరీక్షలు చేయగా 32మంది విద్యార్థులకు దృష్టిలోపాన్ని గుర్తించారు. దృష్టి లోపం కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు కంటి అద్దాలను రాయితీ లో అందిస్తామని సూచించారు. డాక్టర్ విద్యార్థినీ,విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యం,భవిష్యత్తు పట్ల అవగాహన కల్పిస్తూ తగు సూచనలు చేశారు.

# యువజన క్రీడ అధికారి డివైస్ఓ గారికి సన్మానం

**టీసిఏ సిద్దిపేట జిల్లా కన్వీనర్ చెంది రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక నవంబర్26 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**



సిద్దిపేట జిల్లా యువజన క్రీడ అధికారి(డివైస్ఓ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జంగపల్లి వెంకట నర్సయ్య గారిని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసిఏ)సిద్దిపేట జిల్లా కన్వీనర్ చెంది రెడ్డి నరేందర్ రెడ్డి వారి ఆధ్వర్యంలోమర్యాద పూర్వకంగా కలిసి అభినందించటం జరిగింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోడిశంబర్ నెలలో జరిగేరాష్ట్ర స్థాయి గోల్డ్ కప్ టి-20.2025 లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో పాల్గొనే జోన్-2లోని 8 జిల్లా ల జట్లు లీగ్ దశ లో తలపడనున్నాయి. దీనికి గాను జిల్లా అధికారిగా మాకు పూర్తి సహకారం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోటి సి ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు మైలారం బాలరాజ్, ఐర్గం ఉమాపతి, బోనాల శ్రీనివాస్ మరియు నాగేంద్రబాబు పాల్గొనడం జరిగింది

# వేదం పాఠశాల లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం ..

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మేకార్తి దినపత్రిక నవంబర్ 26**




స్థానిక వేదం పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లను తయారు చేసి వాటి గురించి వివరించారు మరియు రాజ్యాంగం యొక్క ప్రవేశికను విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించారు. వేదం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటాము అని రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని, మన ప్రాథమిక హక్కులు మరియు విధులను గౌరవించాలని ఈ హక్కులు మనకు సాధికారతను ఇవ్వడమే కాకుండా మన తోటి పౌరుల పట్ల మన బాధ్యతలను కూడా గుర్తు చేస్తాయని సామాజిక న్యాయం స్వేచ్ఛ సమానత్వం మరియు సౌభ్రాతృత్వం వంటి విలువలను పెంచుకోవడానికి మన రాజ్యాంగం పునాది వేసిందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**- జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం ఆధ్వరంలో**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 గంభీరావుపేట మండల రిపోర్టర్**

గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్ర మాట్లాడుతూ 1949 నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జనవరి 26 1950న దేశంలో అమలులోకి వచ్చింది ఈరోజు భారతదేశానికి అత్యంత ప్రాముఖ్యమైన రోజు ఎందుకంటే అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటారు రాజ్యాంగం అంటే రాజ్యాంగం అనేది దేశాన్ని నడిపించే పెద్ద చట్టపత్రం ఇందులో పౌరుల హక్కులు ప్రభుత్వం ఎలా పనిచేయాలి న్యాయవ్యవస్థ స్వేచ్ఛలు సమానత్వం వంటి అన్ని విషయాలు వ్రాయబడ్డాయి భారత రాజ్యాంగని ఎవరు రూపొందించారు రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ అందుకే ఆయనను ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అని పిలుస్తారు ఎందుకు నవంబర్ 26న రాజ్యాంగ దినం 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించారు 1950 జనవరి 20 అన్న అమలులోకి వచ్చింది అందుకే నవంబర్ 26న రాజ్యాంగ దినంగా జరుపుకుంటారు భారత రాజ్యాంగ ప్రత్యేకతలు ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం సెక్యులర్ సోషలిస్ట్ డెమోక్రటిక్ రిపబ్లిక్ అందరికీ సమాన హక్కులు మౌలిక హక్కులు సామాజిక న్యాయం షెడ్యూల్ కులాల కోసం రాజ్యాంగం చేసిన గొప్ప సేవలు రాజ్యాంగం షెడ్యూల్ క్యాస్టులకు ప్రత్యేక రక్షణ ఇచ్చింది అశ్రూస్వతనిషేధం సమానత్వ హక్కు ఎడ్యుకేషన్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రక్షణ చట్టం రాజకీయాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ రాజ్యాంగ దినం ఎందుకు జరుపుకుంటారు మనకు లభిస్తున్న



అక్కులు గుర్తు చేసుకోవడానికి డెమోక్రసీ విలువలను కాపాడుకోవడానికి అంబేద్కర్ సంఘర్షణలు స్మరించుకొనడానికి సామాజిక న్యాయం సమానత్వం కోసం కట్టుబడి ఉండటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని అన్ని కోర్టులలో అంబేద్కర్ చిత్రపటాలు పెట్టాలని జాతీయమాలలోకి వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బాలల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ ఎగదండి స్వామి దోసల ఉపేందర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మండల అధ్యక్షులు లక్కం బాబు రెడ్డి మల్ల రాజనర్స్ టేకుమల్ల ప్రవీణ్ శని గారపు నరేష్ దోసల రామచంద్రం లక్కం నాంపల్లి తోడేటి చంద్రయ్య దోసల శంకర్ టేకుమల్ల రమేష్ కొత్త రామచంద్రం బరిగెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగం అనేది ఒక దేశానికి అత్యున్నత చట్టం. ఇది దేశ పాలనకు అవసరమైన ప్రాథమిక సూత్రాలు, నియమాలు, ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణం, అధికారులు, ప్రజల హక్కులు మరియు బాధ్యతలను నిర్దేశిస్తుంది. ఇది ఒక దేశం యొక్క చట్టపరమైన, రాజకీయ మరియు పరిపాలనా పరమైన నిర్మాణాన్ని నిర్వహిస్తుంది. చట్టాలు ఎలా రూపొందించబడాలి, అమలు చేయబడాలి మరియు న్యాయవ్యవస్థ ఎలా పని చేయాలి అనే విషయాలను వివరిస్తుంది. రాజ్యాంగం లేకపోతే, దేశ పాలనలో అస్థిరత ఏర్పడి, పౌరులు హక్కులు ప్రమాదంలో పడుతాయని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు.

# కలసి కట్టుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 వేములవాడ**



రాజన్న సిరిసిల్ల, వేములవాడ, నవంబర్ 26():రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో వేములవాడ నియోజకర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో భాగంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరుకొన్నారు బుధవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో వేములవాడ నియోజకర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించగ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒకరు ఎక్కువ, తక్కువ కాదు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించడానికి పోటీ పడండి ఎవరైతే సమాబలుడో మీరే నిర్ణయించండి అంతేగానీ మనలో మనం బేధాలు పెట్టుకోకుండా ముందు ముందు ఎన్నికల్లో వాళ్ళకి స్థానాన్ని కల్పిస్తాము అని అన్నారు ప్రజల వద్దకు పాలన లాగా మీరు స్థానిక ప్రాంతాల్లో ప్రజలతో మమేకం అవ్వండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా పని చెయ్యండి అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో భాగంగా తెలుపడం జరిగింది

# 76 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ చౌరస్థాలోని డా!! బిఆర్.అంబేద్కర్ గారి విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీసీ నేతలు

**– 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ,46 జీవో రద్దుకై డిమాండ్ చేస్తూ,అంబేద్కర్ ముందు బీసీ సంఘాలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న బీసీ నేతలు!**

**– పొలాస నరేందర్ రాష్ట్ర నేత బీసీ సాధికారిత సంఘం**

**– పొలాస వాసు రాష్ట్ర నేత బీసీ సాధికారిత సంఘం**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26 హైదరాబాద్ ప్రతినిధి**

నేడు 76 వ భారత రాజ్యాంగ దినం ,దేశప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ,రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన శుభసంధర్భంగా ,హద్రబాద్‌లోని ట్యాంక్ బండ్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు పొలాస నరేందర్, పొలాస వాసు తదితర సంఘ నేతలు పులాలలను వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.బీసీ బిడ్డ లందరం రాజ్యాంగ రక్షణకు పూనుకోవాలని,రాజ్యాంగం నీడలో మన బీసీ హక్కులను దక్కించుకోవాలని,ఈ రోజు మనం రాజ్యాంగం ఇచ్చిన హక్కులను,గుర్తు చేసుకుంటూ,మన బాధ్యతలను మరింతగా నెరవేర్చుకోవాలని,దేశ అభివృద్ధి,ప్రజాసౌమ్యం బలపరచడంలో ప్రతి పౌరుడి పాత్ర అమూల్యమని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు పొలాస నరేందర్, పొలాస వాసులు అన్నారు. సిఎం రేవంత్ బీసీలకు రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని పలు మార్లు హామీలు ఇచ్చి,చివరకు 46 జీవోతో పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి రిజర్వేషన్లను అధికారికంగా



ఖరారు చేయించారని,గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే,నేడు తప్పుల తడకలతో బీసీలకు కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం జరిగినందున,జీవో 46 రద్దు చేయాలని ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాద్లోని ట్యాంక్ బండ్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత ,భారత రత్న డా!! బి,అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమాల్లో రాష్ట్ర బీసీ నేతలు నరేందర్, శ్రీనివాసులతో పాటుగా పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 గంభీరావుపేట రిపోర్టర్ లక్ష్మణ్**





టియూడబ్ల్యూజే ఐజేయు మండల కార్యవర్గమును జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం టి యూ డబ్ల్యూజే ఐజేయు గంభీరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా టియూడబ్ల్యూజే ఐ జేయు లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు రేగుల దేవేందర్, సహాయ అధికారిగా గాండ్ల రవీందర్ లు వ్యవహరించారు. టియూడబ్ల్యూజె ఐ జేయు గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆసిఫాలీ సాదత్, షేక్ షబ్బీర్, చేపూరి సంతోష్ చారి లు ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రేకుల దేవేందర్, గాండ్ల రవీందర్ ప్రకటించారు. అధ్యక్ష ఎన్నికలో నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠగా జరిగిన పోటీలో 20 ఓట్లకు గాను 19 ఓట్లు పోలవగా 10 ఓట్లతో అధ్యక్షులుగా అబ్దుల్ రహీం గెలుపొందగా, ప్రత్యర్థి బొంగు మల్లేశం ఓటమిపాలయ్యారు. గెలుపొందిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన అబ్దుల్ రహీం మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో పనిచేసిన అధ్యక్షులకు, గౌరవాధ్యక్షులకు, సీనియర్లు, సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాప గారి యాదగిరిగౌడ్, ఎర్ర శ్రీనివాస్, ఉమ్మారెడ్డి శంకర్ రెడ్డి, పెద్దిరాజు, బ్రహ్మచారి, రాజు, నరేష్ చారి, భరత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ భవన్ లో ఆరోగ్య సదస్సు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా రాజ్‌భవన్‌లో జరుగుతున్న ఆరోగ్య సదస్సులో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. రాష్ట్రాలు వేరైనా, భారతదేశ పౌరులుగా మనమంతా ఒక్కటేనని, పరస్పర సహకారంతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం అనిమంత్రి పిలుపునిచ్చారు. భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు భారతదేశ బలం అని, ఆ భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు దోహద పడుతాయన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రమేదైనా, ఏ ప్రాంతంలో నివసించే ప్రజలైనా ఆరోగ్యం విషయంలో కోరుకునేది ఒక్కటే.అనారోగ్యం, అత్యవసర ఆపద వచ్చినప్పుడు తక్షణ, మెరుగైన వైద్య సేవలు పొందాలని, చికిత్స అయ్యే ఖర్చు అందుబాటులో ఉండాలని అనుకుంటారు.ప్రభుత్వాలుగా ప్రజలకు ఏది అవసరమో అది ఇస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం మన బాధ్యత.ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోంది.క్షేత్రస్థాయిలో సబ్ సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రైమరీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవఖాన్ల ద్వారా ప్రివెంటివ్ అండ్ ప్రైమరీ హెల్త్ సర్వీసెస్ అందిస్తున్నాం.సెకండరీ లెవల్‌లో (184) కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లలో స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నాం.గాంధీ, ఉస్మానియా వంటి 48 టీచింగ్ హాస్పిటళ్ల ద్వారా టెర్షియరీ కేర్ సేవలు అందిస్తున్నాం.అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉస్మానియా నూతన హాస్పిటల్, హైదరాబాద్‌లో 3 టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ హెల్త్ సిటీ నిర్మిస్తున్నాం.32 డయాగ్నస్టిక్స్ సెంటర్స్ ద్వారా ప్రభుత్వ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు ఉచిత, నాణ్యమైన డయాగ్నస్టిక్స్ సేవలు అందిస్తున్నాం. ఈ సేవలను ట్రైబల్ ప్రాంతాల్లోనూ అందించేందుకు రాష్ట్రంలో ఉన్న 4 ఐటీడీఏల పరిధిలో హబ్స్ ప్రారంభిస్తున్నాం.ఇవేగాకుండా ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007లో ప్రారంభించుకున్నాం.ఇప్పుడు 1800లకు పైగా రకాల వైద్య సేవలు, సర్జరీలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందుతున్నాయి.డయాబెటీస్, హైపర్ టెన్షన్, కిడ్నీ, గుండె జబ్బుల వంటి పెరుగుతున్న నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్ బర్డెన్‌ను ఎదుర్కొనేందుకు గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశాం. సుమారు 50 లక్షల మంది పేషెంట్లకు వన్ పాయింట్ డెస్టినేషన్‌గా ఈ క్లినిక్స్ సేవలు అందిస్తున్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో 3 డయాలసిస్ సెంటర్ల ద్వారా సుమారు 1200 మంది పేషెంట్లకు డయాలసిస్ సేవలు అందించాం. ఈరోజు 102 డయాలసిస్ సెంటర్ల ద్వారా 12 వేల మంది పేషెంట్లలు సేవలు అందిస్తున్నాం.సగటున 20 కిలోమీటర్లకు ఒక సెంటర్ ఉండే విధంగా మరో 79 సెంటర్లను ప్రారంభించాలని నిర్ణయించాం.దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న కేన్సర్ కేసులను దృష్టిలో పెట్టుకుని ప్రతి జిల్లాలో డే కేర్ కేన్సర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చాం.ఎంసీహెచ్‌లు, ఆరోగ్య మహిళ క్లినిక్స్, మైత్రి క్లినిక్స్ ద్వారా పిల్లలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు వైద్య సేవలు అందిస్తున్నాం.దేశంలోనే తొలిసారిగా, ప్రభుత్వ హాస్పిటళ్లలో ఐవీఎఫ్ సేవలను తెలంగాణలో అందిస్తున్నాం.ఇలా అన్ని రకాలుగా ప్రజలకు వైద్యపరంగా ఏది అవసరమో, ఆ సేవలను అందిస్తూ ముందుకెళు _న్నాం.భవిష్యత్తులో హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం కేపిటల్‌గా డెవలప్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

# రాజన్న సిరిసిల్లలో టీఆర్పీ కార్యాలయం ఘనంగా ప్రారంభం.



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో స్థాపితమైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కార్యాలయం నేడు ఘనంగా ప్రారంభమైంది. జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, గ్రామాల స్థాయి నాయకులు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పలువురు యువకులు, ముంపు ప్రభావిత గ్రామాల నుంచి వచ్చిన బాధితులు టీఆర్పీలో చేరారు. కొత్తగా చేరిన వారికి టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు బుర్ర మల్లేశం గౌడ్ పార్టీ కండువా కప్పి సభ్యత్వాన్ని అందిస్తూ హృదయపూర్వక స్వాగతం తెలిపారు.కార్యక్రమంలో మాట్లాడిన మల్లేశం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని విస్తరించడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్పీ అభ్యర్థులను నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. తీన్మార్ మల్లన్న చేపడుతున్న ప్రజా యాత్రలు, బీసీ%–%ఎస్‌సీ%–%ఎస్‌టీలతో పాటు మైనార్టీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు.

# సిరిసిల్ల జిల్లా కేంద్రంలోజరిగే సిఐటియు 4వ,మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**– నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం దేశాయ్ పల్లి గ్రామంలో సిఐటియు పక్షాన హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్,మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29,కార్మిక చట్టాలను, రద్దుచేసి వాటి శ్రమశక్తి పేరును జోడించి,నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. కార్మికులకు పని భద్రత లేకుండా, ప్రమాద బీమాభద్రత లేకుండా, ఆరోగ్య భద్రత లేకుండా, ఇలా అనేక రకాలుగా కార్మికులకు దక్కవలసిన కనీస హక్కులు కూడా లేకుండా ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలు రాస్తున్నాయి. ఇప్పటికైనా కార్మిక వర్గాలు అందరూ మేల్కొని కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిస్తూ ఈ నెల 30వ తేదీన జరిగే జిల్లా సిఐటియు నాలుగో మహాసభలకు పెద్ద ఎత్తున అన్ని రంగాల కార్మికులు ఉదయం 10 గంటలకు, జిల్లా కేంద్రంలో ఆర్డీవో



కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున ప్రదర్శన , ర్యాలీ ప్రారంభమవుతుంది. ఇట్టి కార్యక్రమానికి కార్మికులువచ్చి విజయవంతం చేయాలని జిల్లా సిఐటియుయూనియన్ పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు హమాలీ సంఘం అధ్యక్షులు కుర్మా రవి, కుర్మా రాజేష్, కుర్మా సంజీవ్, కుడుకల గిరిబాబు, బూరుగు పరశురాములు, మల్యాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి వద్ద ద్విచక్ర వాహానాన్ని ఢీ కొట్టిన లారీ

**– ఇద్దరికి తీవ్ర గాయాలు**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.. ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తున్న దంపతులను కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో దంపతులు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.. ద్విచక్ర వాహనాదరుడికి కాలు విరిగినట్లు తెలుస్తుంది.. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు.. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేతల నివాళులు

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ ట్యాంక్‌బండ్ చౌరస్తాలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర నేతలు పొలాస నరేందర్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు రాజ్యాంగం అందించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలను ప్రతి బీసీ బిడ్డ కాపాడాలని పిలుపునిచ్చారు.

**– జీవో 46 రద్దు చేయాలంటూ ధర్నా**

పంచాయతీ ఎన్నికలను జీవో 46



ఆధారంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడిన బీసీ సంఘాలు, అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టాయి.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినా,



ఇప్పుడు కేవలం 17% రిజర్వేషన్లకే పరిమితం చేశారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత స్థానిక ఎన్నికల్లో 23% రిజర్వేషన్లు ఉండగా, తాజా నోటిఫికేషన్‌లో మరింత తగ్గించడం బీసీలకు అన్యాయమని వారు పేర్కొన్నారు. జీవో 46ను వెంటనే రద్దు చేసి, రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లు పునర్నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ధర్నాలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు నరేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 76 భారత రాజ్యాంగ దినోత్సవం పురష్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

### మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు కలిసి రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు.

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,**



భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకుంటారు. ఈ రోజున, 1949లో భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం, రాజ్యాంగ విలువల పట్ల ప్రజలలో రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం గౌరవాన్ని పెంపొందించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడింది. ఈ చారిత్రాత్మక రోజును స్మరించుకోవడానికి, రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలను గౌరవించడానికి మరియు విద్యార్థులు, పౌరులలో రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య విలువల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ కారిక్రమంలో లక్ష్మి, కవిత, అన్నపూర్ణ, లక్ష్మమ్మ, తుల్జమ్మ, ఈరామణి, పద్మమ్మ, సరిత, జయమ్మ, రజిత, ఎలీశమ్మ, లత తదితరులు పాల్గొన్నారు

# ప్రజాకవి డా. అందెశ్రీ, మరియు ఏటి రామస్వామి మాదిగ సంస్మరణ సమావేశం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సహజ కవి డాక్టర్ అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ, జన జాతరలో మన జెండా జయకేతనమై ఎగరాలి,కొమ్మ చెక్కితే బొమ్మర కొలిచి మొక్కుతే అమ్మారా, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మొదలగు గొప్ప గొప్ప పాటలు రాసి సహజ కవిగా దేశంలోనే కాక, ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడడం, మాదిగ జాతిలో పుట్టడం మనందరికీ గర్వకారణం అని గుర్తు చేసుకొని ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఎం ఈ ఎఫ్ ముందు తరం నాయకులు ఏ.టీ రామస్వామి మాదిగ జాతి మనుగడ కోసం చేసిన తన అమూల్యమైన సేవలు నెమరు వేసుకొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఎం ఈ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠీ సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ , మొదటి తరం నాయకులు సందులపురం కనకయ్య మాదిగ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరపల్లి నాగభూషణం,మల్లేశం,చదరపల్లి నరేష్,పరశురామ్ కవి,బట్టల రాజేందర్,ముస్తాల యాదగిరి బొడ్డు కిష్టయ్య మరియు ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్ పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి యూత్ కాంగ్రెస్ సన్మానం: స్థానిక ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘ చర్చ

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26 వేములవాడ**



?వేములవాడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా దూకుడు పెంచింది. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని బుధవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, స్థానిక ఎన్నికల వ్యూహాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ?వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నేతలు నూతన జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించారు. ?ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తాము చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడికి వివరించారు.ముఖ్యంగా మరికొద్ది రోజుల్లోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు యూత్ కాంగ్రెస్ ఏ విధంగా చురుకుగా పనిచేయాలి, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును ప్రజల్లోకి ఎలా సమర్థవంతంగా తీసుకెళ్లాలి అనే అంశాలపై మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి యువతరం అనుసరించాల్సిన వ్యూహాలు మరియు కార్యాచరణపై జిల్లా అధ్యక్షుడు వారికి దిశానిర్దేశం చేశారు. ?రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో కూడా విజయపథంలో నడిపించేందుకు యువతరం అత్యంత కీలకంగా వ్యవహరించాలని నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని తిరుగులేని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి కృషి చేయాలని అన్నారు. ?ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగం మురళి, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, చంద్రుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చెట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కొనరావుపేట కో-ఆర్డినేటర్ నవీన్, మైనార్టీ పట్టణ సయ్యద్ పాషా, సందెల శశికుమార్, ఇర్ఫాన్, రాజేందర్, నవీన్, పాండు, జాన్సన్, శేఖర్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు తీసుకొచ్చే సర్పంచ్‌లనే ఎన్నుకోవాలి: బిజిపి నేత డా. వికాస్

### – స్థానిక ఎన్నికలు కేంద్ర నిధుల కోసమే: చెన్నమనేని వికాస్

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, అభివృద్ధి జరగాలంటే నిధులు, తీసుకురాగలిగే సర్పంచ్‌లనే ప్రజలు ఎన్నుకోవాలని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర నిధుల కోసమే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తోందని ఆయన ఆరోపించారు. బుధవారం నాగారం గ్రామంలో బీజేపీ నాయకులు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దాదాపు రెండు సంవత్సరాల పాటు స్థానిక సంస్థలు లేకుండా ప్రభుత్వం నడుస్తుండటం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా నీరుగారిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో నిధులు లేవని, రాష్ట్రం అప్పుల పాలైందని చెప్తున్నారని గుర్తుచేసిన వికాస్, మరి ఈ ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్‌ను గెలిపిస్తే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారని ప్రజలు ఆలోచించి ఎన్నుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వృథా అవుతున్నాయని, ఆ నిధులు వస్తేనే గ్రామాల్లో పనులు జరుగుతాయనే ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడుతోందని ఆరోపించారు.

**కేంద్ర నిధులతోనే అభివృద్ధి:**

గ్యాస్, రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్లు వంటివన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, బోర్ వెల్స్, విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని తెలిపారు.

అలాగే, బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని ప్రజలు ఏకగ్రీవంగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి రూ. 10 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 1.50 కోట్ల రూపాయల విలువైన అధునాతన పరికరాలు బండి సంజయ్ అందించారని గుర్తు చేశారు. విద్యా పరంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించడం, 20 వేల సైకిళ్లు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులు మరియు సీఎస్ఆర్ నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారని, బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే వారి వెంట బండి సంజయ్ ఉంటారని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా బీజేపీ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బాలాజీ, మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ రవి, సురేష్, వికాస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



భారత ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని స్మరించుకుంటూ రాజ్యాంగ దినోత్సవంను ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా, ఆ చారిత్రక రోజును గుర్తించేందుకు దేశవ్యాప్తంగా ఈ రోజును సంవిధాన దివస్ గా పాటిస్తున్నారు.ఈ కార్యక్రమం లో, కాలేజీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు. పౌరులుగా దేశ చట్టాలను గౌరవించడం, రాజ్యాంగంలో పేర్కొన్న విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ప్రతిజ్ఞలో ప్రస్తావించారు.తరువాత లెక్చరర్లు రాజ్యాంగ నిర్మాణం, దాన్ని రూపొందించిన రాజ్యాంగ సభ లక్ష్యాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాత్ర, రాజ్యాంగంలోని ముఖ్య అంశాలు, మౌలిక హక్కులను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.రాజ్యాంగం దేశ ఐక్యత అఖండతలకు ఆధారం మాత్రమే కాకుండా, పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించేందుకు రూపొందించిన అత్యుత్తమ గ్రంథం అని అధ్యాపకులు చెప్పారు.విద్యార్థులు కూడా ఈ సందర్భంగా రాజ్యాంగ చరిత్ర, దాని ప్రత్యేకతలపై ప్రశ్నలు అడిగారు. రాజ్యాంగం పట్ల గౌరవభావం, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అధ్యాపకులు తెలిపారు.

# 76వ 'భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం..

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,**



సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో 76వ 'భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్ అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు.

# ఎన్నికల వేళ.. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దు: పోలీసులు

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,**



తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల రేపథ్యంలో, ప్రజలు రూ. 50,000 కంటే ఎక్కువ 5గదు, విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లవద్దన్ ంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ బుధవారం తెలిపారు. త్రాలు లేని నగదు, వస్తువులను పోలీసులు జప్తు చేస్తారని, సరైన ధ్రువపత్రాలు చూపితేనే తిరిగి తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల యమనిబంధనలను పాటించాలని, ప్రచారంలో ఇబ్బంది కలిగించే వ్యాఖ్యలు, శాంతిభద్రతలకు రంగం కలిగించే చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు శాంతంగా ముగిసేందుకు సహకరించాలని కోరారు

# రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేద్దాం: ఎస్పీ

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,**



భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పారితోష్ పంకజ్ అన్నారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని గిరిజన లా కళాశాలలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించిందని చెప్పారు. వాటిని అధికారులు, పోలీసులు గౌరవించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,**



లాంఛనంగా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల.అధికారి రాణీ కుముదిని..! డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు వెంటనే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించిన మిషనర్...మూడు విడతల్లో ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీన తొలి విడత, డిసెంబర్ 14వ తేదీన రెండో విడత,డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు నిర్వహణ మొదటి విడత ఎన్నికల నామినేషన్లు నవంబర్ 27వ తేదీ నుండి..రెండవ విడత నామినేషన్లు నవంబర్ 30వ తేదీ నుండి...మూడవ విడతకు సంబంధించిన నామినేషన్లు డిసెంబర్ 3వ తేదీ నుండి ప్రారంభమవుతాయి...పోలింగ్ ఉదయం ఏడు గంటల ముందు మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్...పోలింగ్ ముగిసిన వెంటనే గంట విరామం ఇచ్చి ఓట్ల లెక్కింపు మొదలు పెడతారు...లెక్కింపు పూర్తైన వెంటనే వివాదాలు ఏమీ లేకపోతే ఫలితాలు కూడా ప్రకటిస్తారు..ఫలితాలకు సంబంధించి ఫిర్యాదులు ఉంటే ఎన్నికల అధికారులకు లిఖిత పూర్వకంగా తెలియచేసే అవకాశం ఉంటుంద.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

**- వేతనాలు ఇవ్వకుంటే ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా ఇల్లు ముట్టడిస్తాం**
**- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి డిమాండ్**



మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,
నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని,ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ2005 వ సంవత్సరం ఏప్రిల్ 12న ప్రారంభమైన నేషనల్ రూరల్ హెల్త్ మిషన్,2013లో ప్రారంభమైన నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ రెండు కలిపి నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో వైద్య ఆరోగ్య రంగంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సేవలు కొనసాగుతున్నాయని, తెలంగాణలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం 60:40 శాతంగా ఉందని, దీనివలన నేషనల్ హెల్త్ మిషన్ లో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలు,డాక్టర్లు,నర్సింగ్ ఆఫీసర్స్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్,ల్యాబ్ టెక్నీషియన్లు,ఫార్మసీ ఆఫీసర్స్,అకౌంటెంట్లు,డాటా ఎంట్రీ ఆపరేటర్స్, సెక్యూరిటీ గార్డులు,సపోర్టింగ్ స్టాఫ్,సానిటేషన్ సిబ్బంది,ఇతర అన్ని క్యాడర్ల ఉద్యోగులు సుమారు 17,541 మందికి కనీస వేతనాలు అందక,చట్టబద్ధ సౌకర్యాలు అమలు కాక,ఉద్యోగాలు రెగ్యులర్ కాక దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,వీరందరు ఏదో ఒకరోజు పర్మినెంట్ అవుతామని ఆశతో గత 20 సంవత్సరాలుగా ప్రజలకు సమర్థవంతంగా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నారని,ప్రభుత్వాలు మారిన విరి బ్రతుకులు మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల మూడు నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని,అందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.లినేషనల్ హెల్త్ మిషన్ లో ప్రజలకు,ఉద్యోగులకు నష్టపరిచే ఏ విధమైన సంస్కరణలు చేసిన ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు జిల్లాల్లో,రాష్ట్ర కేంద్రంలో చేస్తున్న పోరాటాలకు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారు తెలిపారు,నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు,ఇతర సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో దశల వారి ఆందోళన, పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# రైతు కార్మిక హక్కుల పరిరక్షణకు మెమోరాండం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,
సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల అఖిల భారత కమిటీ పిలుపు మేరకు మంగళవారం గీసుకొండ తహసీల్దార్‌కు ప్రతినిధి బృందం మెమోరాండం అందించింది. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలని, కార్మికులను బానిసలుగా మారుస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయకుండా, స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు%-%2025ను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి కనీస వేతనం ?700గా నిర్ణయించాలని, లౌకిక ఐక్యతను కాపాడాలని, కౌలుదారులకు రుణ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు టి. బ్రహ్మాచారి, కోట దేవయ్య, కోట సంతోష, బాదావత్తులచ్చు తదితరులు పాల్గొన్నారు.తొగ్గిటి బ్రహ్మాచారి,సీఐటీయూ జిల్లా కమిటీ మెంబర్

# గడ్డం వారి నూతన వస్త్ర బహూకరణ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో తెదేపా నేత గడ్డం ఉమామహేశ్వరరావు లక్ష్మీ దంపతుల చిరంజీవుల నూతన వస్త్ర బహూకరణ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవులు సలోమి గ్రేస్ శ్రీమంత్ గ్రేసులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ కూటమి నేతలు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్‌కు తిరిగి 'టెక్స్‌టైల్ హబ్' ప్రతిష్ట కేటీఆర్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



ఉమ్మడి వరంగల్ కు పూర్వ వైభవం మళ్లీ చేరువలోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (కెఎంటిపి) సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూఈ ప్రాజెక్టు భవిష్యత్‌లో తెలంగాణ ఉపాధి గుండెకాయగా నిలుస్తుందన్నారు. ఒకప్పుడు అజంజాహీ మిల్లు, విస్తారమైన పత్తి పంటలు, నేతన్నల కళలకు నిలయమైన వరంగల్ అన్యాయ పాలనలో ప్రతిష్ఠ కోల్పోయిందని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు సూరత్, బివాండి, షోలాపూర్‌కి వలస వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఆ పరిస్థితిని మార్చేందుకు 2017లో కేసీఆర్ ప్రభుత్వం 'ఫామ్ టు ఫ్యాషన్' కాన్సెప్ట్‌తో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కి శంకుస్థాపన చేసి, నేడు కైటెక్స్, యంగ్‌వన్ వంటి సంస్థలు 25%-%30 వేల మందికి ఉపాధి ఇవ్వబోతున్నాయంటే, ఇది వరంగల్‌కు శుభపరిణామమని అన్నారు. పీఎం మిత్ర స్కీమ్‌కు కూడా ఇదే పార్క్ స్ఫూర్తి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "తెలంగాణ ఆచరిస్తుంది%ొ% దేశం అనుసరిస్తుంది" అన్న తమ మాట ఇక్కడ నిజమైందని చెప్పారు. పార్క్‌లో డ్రైనేజ్, సివరేజ్, కామన్ సదుపాయాలు, ఆర్‌ఓబీ వంటి పెండింగ్ పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని కోరారు. స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజా ప్రతినిధులకు సూచించిన కేటీఆర్, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సందడి

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం భారీ స్థాయిలో జరిగిన సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ్ రెడ్డి, పల్ల రాజేశ్వర్ రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్‌తో పాటు మాజీ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ "రాబోయేది టీఆర్ఎస్ ప్రభుత్వమే%ొ% సీఎం కాబోయేది కేసీఆర్" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, న్యాయవాదులు, కుల సంఘాలు పార్టీ విజయానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ మాట్లాడుతూ ఈ నెల 29న ప్రారంభమయ్యే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కోరారు. 11 రోజుల కేసీఆర్ దీక్షతో తెలంగాణ సాధ్యమైందని, ఇప్పుడు వచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు సహా ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని ఆయన విమర్శించారు. ఎవ్వరూ భయపడవద్దని, పార్టీ బలోపేతం కోసం గట్టిగా ముందుకు సాగాలని కేటీఆర్ హితవు పలికారు.

# 76 భారత రాజ్యాంగం దినోత్సవం..

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్ర మాట్లాడుతూ 1949 నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జనవరి 26 1950న దేశంలో అమలులోకి వచ్చింది ఈరోజు భారతదేశానికి అత్యంత ప్రాముఖ్యమైన రోజు ఎందుకంటే అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటారు రాజ్యాంగం అనేది దేశాన్ని న్యాయవ్యవస్థ స్వేచ్ఛలు సమానత్వం వంటి అన్ని విషయాలు వ్రాయబడ్డాయి భారత రాజ్యాంగని ఎవరు రూపొందించారు రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ అందుకే ఆయనను ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అని పిలుస్తారు నవంబర్ 26న రాజ్యాంగ దినం 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించారు 1950 జనవరి 20 అన్న అమలులోకి వచ్చింది అందుకే నవంబర్ 26న రాజ్యాంగ దినంగా జరుపుకుంటారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ బాలల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ ఎగదండి స్వామి దోసల ఉపేందర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మండల అధ్యక్షులు లక్కం బాబు రెడ్డి మల్ల రాజనర్స్ టేకుమల్ల ప్రవీణ్ శని గారపు నరేష్ దోసల రామచంద్రం లక్కం నాంపల్లి తోడేటి చంద్రయ్య దోసల శంకర్ టేకుమల్ల రమేష్ కొత్త రామచంద్రం బరిగెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ కరపత్రాలు విడుదల..

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినగోపి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు కావున బండి సంజయ్ కుమార్ పంపించిన కరపత్రాలను ప్రజలకు ఇచ్చి వాటిని వివరిస్తూ వారి దగ్గర నుండి సంతకాలు సేకరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో ఓ బి సి మోర్చ రాష్ట్ర అధికారం ప్రతినిధి కుక్కు దేవేందర్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు నర్సింలు నాయకులు నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రమేష్ శంకర్ నవీన్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ రాజు ఎల్లం రవీందర్ నాయక్ ఆంజనేయులు రాజేష్ చారి సంతోష్ చారి స్వామి రాజు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి గ్రామ ప్రజల ఆర్థిక సహాయం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన దిడ్డిసంతోష్ ఇటీవల హైదరాబాదులో కారు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే, ఒక నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆ కుటుంబానికి ఇద్దరు ఆడపిల్లలు తండ్రి లేని లోటు ఎవరు తీరుస్తారని గ్రామ ప్రజలు మరియు మృతుని మిత్ర బృందం ఆ కుటుంబానికి అండగా మేమున్నాం ఆదర్శంగా ఉందాం అండగా నిలుద్దాం. అని 50వేల రూపాయలు పోగుచేసి పెద్ద మనసుతో దాతృత్వం చాటుకున్నారు. ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అని గ్రామస్తులు నిరూపించారు.ఈ కార్యక్రమంలో కూస వెంకట్ రెడ్డి, కూస రాజయ్య, కూస సుదర్శన్,అనుముల కుమారస్వామి,గూడ మహేందర్, పెండ్లి రాజేందర్, పెంతల రాజు, అరిగేల రాజేష్, చింతం సతీష్, కేశపాక విజేందర్, శెట్టి రవి, ముసుకు మహేందర్, కూస వినోద్, పెద్ది రాజు,కేశపాక రవి గ్రామ ప్రజలు మిత్ర బృందం తదితరులు చాలామంది సహాయం చేసిన వారు ఉన్నారు.

# వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ ప్రారంభం

**- మహిళా స్వయం ఉపాధికి కొత్త అడుగు**



మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,
రెడ్డికాలనీలో రామ సంధ్య రమేష్ దంపతుల ఆధ్వర్యంలో మహిళా నిర్వాహకులు కాసగాని కళ్యాణి వేణుగౌడ్, బానోతు లలిత రవి దంపతులు ఏర్పాటు చేసిన వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ ను కంపెనీ రాయల్ డైమండ్ గోవిందు బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయడం ఆనందకరమన్నారు. హెల్త్ కేర్, హెూమ్ కేర్, పర్సనల్ కేర్, వ్యవసాయ ఉత్పత్తులతో కూడిన కంపెనీ ప్రాడక్ట్స్ ప్రతి కుటుంబానికి ఉపయోగకరమని, ఎలాంటి దుష్ప్రభావాలు లేవని తెలిపారు. ఆరోగ్య రక్షణ కోసం ఉమ్మడి వరంగల్ ప్రజలు ఈ ఉత్పత్తులను వినియోగించాలని, ఇది ప్రజల స్టోర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరుకొండ రాధిక, శ్రీకాంత్ గౌడ్, చిన్నారి సాత్విక, దాసరి సవిత, సత్యం గౌడ్ దంపతులు, తాళ్లపెల్లి కృష్ణ మోహన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహ్మద్ ఖాదర్ పాషా, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం. భారత రాజ్యాంగ 76 వ దినోత్సవం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 26,



పురస్కరించుకొని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ దేశం లోని ప్రతి పౌరునికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభం భారత రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగింది అని విధిగా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ బద్ధ పాలన అందిచడానికి రాజ్యంగాము ద్వారా పదవులు పొందిన పాలకులు కృషి చేయాలని. రాజ్యాంగ ఫలాలు వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి అందించి రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాలని రాజ్యాంగ పరి రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సభ్యులు డి సుమన్ తదితరులు పాల్గొన్నారు




# ఆనాటి రొమాంటిక్ సీన్స్‌పై తమన్నా ఏమన్నదంటే..!

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో చేస్తూ, ఒక మోస్తరు రొమాంటిక్ సీన్స్ చేస్తూ వచ్చింది. చాలా సినిమాల్లో ముద్దు సీన్లు అవసరం ఉన్నా కూడా సున్నితంగా నో చెప్పింది. అలాంటి తమన్నా తన 'జీ కర్దా' వెబ్ సిరీస్‌లో మాత్రం శృతి మించింది. హద్దులు చెరిపేస్తూ తమన్నా అందులో చేసిన సీన్స్ ఆ సమయంలో చర్చనీయాంశం అయ్యాయి. తమన్నా కెరీర్ చివరి దశకు వచ్చింది కనుక, ఇకపై ఆమె ఇండస్ట్రీలో పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోవడం సాధ్యం కాదు కనుక ఇలాంటి పాత్రలు, ఇలాంటి సీన్స్ చేస్తుంది అంటూ చాలా మంది చాలా రకాలుగా కామెంట్స్ చేశారు. ముఖ్యంగా అందులోని బోల్డ్ సీన్స్ ను చూసి చాలా మంది షాక్ అయ్యారు. తమన్నా ఇన్నాళ్ల కెరీర్ లో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు అంటూ కొందరు ఆమెను విమర్శించారు.ఇన్నాళ్లుగా ఆమె కాపాడుకుంటూ వచ్చిన ఒక మంచి ఇమేజ్‌ను ఈ ఒక్క వెబ్ సిరీస్‌తో తమన్నా ఎందుకు పోగొట్టుకోవాల్సి వచ్చిందని చాలా మంది ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమన్నా చేసిన ఆ బోల్డ్ సీన్స్ విషయంలో కొందరి అభిప్రాయం వేరుగా ఉంది. సినిమా లేదా సిరీస్ ఏదైనా ఖచ్చితంగా ప్రేక్షకులను అలరించడం కోసం, తాము చెప్పాలి అనుకున్న కథను సరిగ్గా చెప్పడం కోసం కొన్ని సార్లు బోల్డ్ సీన్స్ ఇతర సీన్స్ ఉంటాయి. కనుక తమన్నా ఆ సీన్స్‌లో నటించడంలో తప్పు లేదని అన్నారు. అయితే ఇన్నాళ్లు ఆ వెబ్ సిరీస్, బోల్డ్ సన్నివేశాలపై స్పందించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చని మిల్కీ బ్యూటీ తమన్నా ఎట్టకేలకు స్పందించింది. తాను చేసిన పనిని కొందరు విమర్శించినా తాను మాత్రం పట్టించుకోలేదు అంది. జీ కర్దా వెబ్ సిరీస్ 2023 లో అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ చేయబడింది. ఆ వెబ్ సిరీస్‌కి పెద్దగా హిట్ టాక్ రాలేదు. కానీ తమన్నా యొక్క బోల్డ్ సీన్స్, కొన్ని ఇతర సన్నివేశాల కారణంగా ఎక్కువ మంది చూసిన వెబ్ సిరీస్‌గా నిలిచింది. జీ కర్దా లో తాను చేసిన బోల్డ్ సీన్స్ గురించి తమన్నా స్పందించింది. ఆమె తాజా చిట్ చాట్‌లో మాట్లాడుతూ... జీ కర్దా లో వచ్చే ఆ సీన్స్ అన్నీ కూడా కథానుసారంగా వస్తూ ఉంటాయి. కొన్ని సీన్స్ యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో వస్తే, కొన్ని డాన్స్ చేస్తున్న సమయంలో వస్తాయి. కనుక అవి ప్రత్యేకంగా బోల్డ్ సీన్స్ అనడానికి ఏమీ లేదు అన్నట్లుగా తమన్నా చెప్పుకొచ్చింది. అంటే కావాలని అవి పెట్టినవి కావు అని, ఆ సీన్స్ యాక్షన్ సన్నివేశాల్లో లేదా పాటల్లో మాత్రమే వచ్చింది అన్నట్లుగా చెప్పుకొచ్చింది.తమన్నా ఈ మధ్య కాలంలో ఎక్కువగా సినిమాల్లో కనిపించడం లేదు. హీరోయిన్‌గా కంటే ఐటెం సాంగ్స్ కోసం తమన్నాను ఎక్కువగా సంప్రదించడం విశేషం. ఆమె ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. దాంతో ఆమెకు బాలీవుడ్ నుంచి మొదలుకుని టాలీవుడ్ కోలీవుడ్ వరకు అన్ని భాషల్లోనూ ఐటెం సాంగ్స్ ఆఫర్లు వస్తున్నాయి. ఆచితూచి తమన్నా ఐటెం సాంగ్స్‌ను ఎంపిక చేసుకుంటుంది. హీరోయిన్స్ రేంజ్‌లో తమన్నా ఐటెం సాంగ్స్ కు పారితోషికం తీసుకుంటుంది అనే వార్తలు వస్తున్నాయి.తమన్నా ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు వందల కోట్ల వసూళ్లు నమోదు చేసిన నేపథ్యంలో ఆమెకు డిమాండ్ భారీగా పెరిగింది. అందుకే ఆమె నుంచి మరిన్ని ఐటెం సాంగ్స్ వస్తాయనే నమ్మకం ను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. వెబ్ సిరీస్‌ల్లోనూ నటించేందుకు తమన్నా రెడీగా ఉంది. హీరోయిన్‌గా తమన్నా సినిమాలు ముందు ముందు మరింతగా తగ్గుతాయేమో అనే చర్చ కూడా నడుస్తోంది.

# ఒరిజినల్ మోనో ట్రాక్ తో శివ రానున్నాడు




టాలీవుడ్ ట్రెండ్ సెట్టర్ మూవీ 'శివ' గురించి ఎప్పుడూ ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంటుంది. నాగార్జునను టాలీవుడ్ స్టార్‌గా నిలిపిన సినిమా శివ. ఇండియన్ సినిమాకు వర్మ వంటి గొప్ప దర్శకుడిని ఇచ్చిన సినిమా శివ అనే విషయం ఎవరూ కాదనలేని సత్యం. శివ సినిమాను వర్మ ఎలా తీశాడు, ఆ సమయంలో ఆయనకు ఉన్న అనుభవం గురించి కథలు కథలుగా వీడియోలు వస్తూ ఉంటాయి. ఇక శివ సినిమాను ఎప్పుడు థియేటర్‌ల ద్వారా విడుదల చేసినా ప్రేక్షకులు అసక్తి చూపిస్తూ ఉంటారు. బుల్లి తెరపై వందల సార్లు టెలికాస్ట్ అయిన శివ సినిమాను ఇంకా థియేటర్ల ద్వారా రీ రిలీజ్ చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే శివ మరోసారి థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు 50 ఏళ్లు పూర్తి కాబోతున్న నేపథ్యంలో శివ సినిమాను రీ రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్టూడియో నుంచి అధికారికంగా ప్రకటన వచ్చింది. అంతే కాకుండా రామ్ గోపాల్ వర్మ సైతం శివ సినిమా గురించి, రీ రిలీజ్‌కి సంబంధించిన ప్లాన్ గురించి మాట్లాడాడు. ఆయన ఎక్స్ లో వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో వర్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ఒక్క పాత సినిమాకు వినియోగించని అత్యాధునిక ఏఐ టెక్నాలజీని ఉపయోగించి సౌండ్ ట్రాక్‌ను అద్భుతంగా మార్చినట్లుగా చెప్పుకొచ్చాడు. తప్పకుండా సినిమా ప్రేక్షకులు అద్భుతమైన అనుభూతిని పొందే విధంగా సినిమా సౌండ్ ట్రాక్ ఉంటుంది అంటూ అక్కినేని ఫ్యాన్స్‌కు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులకు హామీ ఇచ్చాడు.

# రిలీజ్ కు ముందే 2 సార్లు.. వార్-2 మేకర్స్ ఎందుకిలా?




అయితే ఇప్పుడు ఆ సినిమా ట్రిమ్మింగ్స్ కోసం సోషల్ మీడియాతో సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ వార్-2. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఆ సినిమాతోనే తారక్.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ చిత్రంలో హృతిక్ ను ఢీకొట్టే పాత్రలో కనిపించనున్నారు. యష్ రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపుదిద్దుకుంటున్న వార్-2 మూవీని ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ సినిమా.. ఆగస్టు 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది. తెలుగు, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఇప్పుడు ఆ సినిమా ట్రిమ్మింగ్స్ కోసం సోషల్ మీడియాతో సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. తప్పనిసరి పరిస్థితుల మధ్య సెన్సార్ల మీద సెన్సార్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అసలు వార్-2 మేకర్స్ ఎందుకు అలా చేస్తున్నారోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఇంతకీ ఏం జరుగుతుందోనని అంటున్నారు. నిజానికి ఆ సినిమా రన్ టైమ్ ను 182 నిమిషాల 49 సెకన్లుగా మేకర్స్ లాక్ చేసినట్లు తెలిసింది. సెన్సార్ కూడా పూర్తి చేశారు. కానీ ఆ తర్వాత ఎందుకో తొలిసారి ట్రిమ్ చేశారు. దాదాపు తొమ్మిది నిమిషాల ఫుటేజ్ ను తొలగించారని సమాచారం. అనంతరం మరోసారి సెన్సార్ బోర్డు అధికారులకు సమర్పించారు. అప్పుడు మూవీ రన్ టైమ్ 173 నిమిషాల 24 సెకన్లుగా ఫిక్స్ అయింది. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ అందించింది. దీంతో అంతా ఓకే అయిపోయిందని అనుకున్నారు. కానీ ఇప్పుడు మరోసారి ట్రిమ్ చేసినట్లు తెలుస్తోంది. రెండు నిమిషాల సీన్స్ ను తొలగించినట్లు సమాచారం. ఇది కేవలం తెలుగు వెర్షన్ కేనని టాక్. హిందీ వెర్షన్ 173 నిమిషాల 24 సెకన్లతోనే రిలీజ్ అవుతుంది. కానీ తెలుగు వెర్షన్ 171 నిమిషాల 44 సెకెన్ల రన్ టైమ్ తో రానుందని సమాచారం. కాగా.. సినిమాలో హీరోయిన్ గా కియారా అద్వానీ నటిస్తుండగా.. ఇప్పుడు తెలుగు వెర్షన్ లో ఆమెకు సంబంధించిన సీన్స్ ను కట్ చేసినట్లు తెలుస్తోంది. అలా రెండు సార్లు ట్రిమ్మింగ్స్ చేసిన మేకర్స్ కే అసలు కారణం తెలియాలి.

# ఆసక్తిగా పరదా ట్రైలర్.. అనుపమ సాహస యాత్ర కథ ఇదే




మలయాళ యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ పరదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను డైరెక్టర్ ప్రవీణ్ కంద్రేగుల సోషియో డ్రామా జానర్లో తెరకెక్కిస్తున్నారు. ఆగస్టు 22న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కు హాజరై.. వీడియో రిలీజ్ చేశారు.పల్లెటూరికి చెందిన సుబ్బు అనే అమ్మాయి పాత్రలో కనిపించనుంది. సుబ్బు ఓ సాహస యాత్రకు వెళుతుంది. హిమాలయాల క్లిష్టమైన ప్రాంతాల్లో ఉన్న ఆలయాన్ని చేరుకోవడానికి చేసే సాహసాలు, పోరాటాలను ఈ ట్రైలర్ లో చూపించారు. ఈ క్రమంలో అనుపమ తమ తన గమ్యస్థానాన్ని చేరుకోవడానికి దర్శన, సంగీతతో ఒక టీమ్ గా ఏర్పరుస్తుంది. ఆమె మాత్రం ముఖాన్ని పరదా చాటునే దాచిపెట్టుకుంటుంది.అయితే అది తన గ్రామంలోని ఆచారంగా తెలుస్తుంది. ఈ పరదా వెనుక తాను ఆచరించే కారణాలు ఉంటాయి. ఎవరు ఎంత చెప్పినా ఆమె పరదా తీయదు. అనుపమ ఆమె తన నమ్మకాలకు కట్టుబడి ఉంటుంది. ఆమె వెనుక ఆమె గ్రామం నేపథ్యమైన బలమైన కథ ఉంది. పల్లెటూరిలో ఆలయం, అమ్మవారు, ఊరి కోసం ఏదైనా చేసే జనం, సాంప్రదాయాలు, ఆచారాలు, మూఢనమ్మకాల చుట్టూనే కథ తిరుగుతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది.ట్రైలర్ చివరిలో గూస్ బంప్స్ వచ్చేలా అనుపమను కాళి దేవత రూపంలో చూపించారు. ఈ షాట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంతా గ్రామీణ నేపథ్యం, సాహస యాత్ర చుట్టూనే తిరుగుతుంది. ట్రైలర్ లో విజువల్స్ ఆకట్టుకున్నాయి. అనుపమ నటన నేచురల్ గా ఉంది. సాంకేతికంగానూ మూవీటీమ్ అదరగొట్టింది.కాగా, ఈ సినిమాకు గోపీ సుందర్ సంగీతం అందించార. దర్శకుడు కొత్త కొత్త లొకేషన్లను సినమాలో చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు 22న తెలుగు, మలయాళం రెండింటిలోనూ విడుదల కానుంది.

# బాలయ్య ప్రణాళిక 2026 నుంచి అమల్లోకా!



నటసింహ బాలకృష్ణ కెరీర్ ఆరంభంలో ఏడాది ఆరేడు సినిమాలు రిలీజ్ చేసేవారు. పాత రోజుల్లో మూడు షిఫ్టుల్లో పని చేయడంతోనే రిలీజ్ లు సాధ్యపడేది. నటసింహ బాలకృష్ణ కెరీర్ ఆరంభంలో ఏడాది ఆరేడు సినిమాలు రిలీజ్ చేసేవారు. పాత రోజుల్లో మూడు షిఫ్టుల్లో పని చేయడంతోనే రిలీజ్ లు సాధ్యపడేది. కాలక్రమంలో మూడు షిఫ్టుల ట్రెండ్ అన్న ది సీనియ ర్లతోనే ముగిసిపోయింది. ఇక ఆరు సినిమల రిలీజ్ సంగతైతే? ఇప్పటి జనరేషన్ యువత కైతే తెలియనే తెలియదు. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడమే కానా కష్టంగా మారిన రోజులివి. స్టార్ హీరోలంతా ఇలా సినిమాలు చేయడం వల్ల ఇండస్ట్రీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ విషయంలో హీరోలు కూడా మారాలని చాలా సందర్భాల్లో అనుకున్నారు. ఏడాదికి నాలుగు సినిమాలు: బహిరంగ ప్రకటనలు కూడా ఇచ్చారు. కానీ ఏ హీరో ఆచరణని అమలులోకి తీసుకురాలేదు. ప్రకటన కేవలం అక్కడికే పరిమితమైంది. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడం కూడా చాలా మంది హీరోలకు సాధ్య పడటం లేదు. కొంతలో కొంతైనా సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లాంటి వారే ఉత్తమంగా కనిపిస్తున్నారు. వీళ్లైనంత వేగంగా షూటింగ్ లు పూర్తి చేసి సినిమాలు రిలీజ్ చేయ గల్గుతు న్నారు. మిగతా హీరోలు కూడా ఏడాదికి రెండు సినిమాలైనా రిలీజ్ చేయయగల్గితే పరిశ్రమకు కలిసొస్తుందని...నిర్మాతకు లాభదాయకంగా ఉంటుందని భావించినా అది జరగడం లేదు.బాలయ్య పాన్ ఇండియా సినిమా: దీనికి సంబంధించి నిర్మాతల సంఘం హీరోలతో పలు భేటీలు నిర్వహించినా? అది అక్కడికే పరిమి తమైంది. హీరో ఒక సినిమాకు డేట్లు కేటాయించిన తర్వాత మరో సినిమాకు కాల్షీట్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. పాన్ ఇండియా మోజులో పడిన తర్వాత సన్నివేశం పూర్తి భిన్నంగా ఉంది. ఆ సినిమా కోసమే సంవత్సరాల పాటు పని చేస్తున్నారు. మొదలైన పాన్ ఇండియా సినిమా రిలీజ్ అయ్యే వరకూ మరో సిని మాకు కమిట్ అయ్యే పరిస్థితి లేకుండా పోతుంది. 'అఖండ 2' తో బాలకృష్ణ కూడా పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెడుతున్నారు. పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. అలాగని బాలయ్య ఈ సినిమాకే బాండ్ అవ్వలేదు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కొత్త కథలు వింటూ వాటిని ఒకే చేస్తున్నారు. అతి త్వరలోనే గోపీచంద్ మలినేనితో బాలయ్య కొత్త ప్రాజెక్ట్ మొదలవుతుంది. ఇంతలోనే బాలయ్య మరో సంచలన నిర్ణయం కూడా తీసుకున్నారు. ఏడాదికి నాలుగు సినిమాలైనా నిర్మా లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని భావిస్తున్నారు. అనుపమ సాహస యాత్ర కథ ఇదే అభిమానులకు గుడ్ న్యూస్: ఇటీవల కొంత మంది నిర్మాతలు ఆయన్ని కలిసి ఇండస్ట్రీ సమస్యలు సహా తాజా పరిస్థితిని వివరించారు. దీంతో బాలయ్య కూడా సినిమాలు చేసే విధానం మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే నాలుగు సినిమాల అంశాన్ని వారి వద్ద ప్రస్తావించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాలయ్య అంటే మాటకే పరిమితం చేయరు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తారు. ఇచ్చిన మాటను వచ్చే ఏడాది నుంచే అమలులోకి తీసుకు రావాలనుకుంటున్నారుట. ఇది నందమూరి అభిమానులకు మంచి శుభవార్తే.

# ఐదేళ్ల పూజా ఎదురుచూపులకు తెర..!



ఒక లైలా కోసం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన పూజా హెగ్డే ఆ వెంటనే వరుణ్ తేజ్ నటించిన 'ముకుంద' సినిమాలోనూ నటించింది. రెండు సినిమాలు ఒక మోస్తరుగానే ఆడటంతో టాలీవుడ్‌లో ఈమె నిలదొక్కుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే లక్కీగా అల్లు అర్జున్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'డీజే' సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కించుకుంది. మొదటి రెండు సినిమాలతో పోల్చితే పూర్తి విరుద్ధంగా డీజే సినిమాలో హాట్ లుక్ లో కనిపించి సర్‌ప్రైజ్ చేసింది. స్కిన్ షో చేయడం ద్వారా పూజా హెగ్డే కి ఒక్కసారిగా పాపులారిటీ దక్కింది. టాలీవుడ్‌లో మోస్ట్ బ్యూటీఫుల్ హీరోయిన్‌గా కూడా పూజా హెగ్డే నిలిచింది. టాలీవుడ్ టాప్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది.రంగస్థలం సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించడంతో పాటు, ఎన్టీఆర్ సినిమాలో అరవింద సమేత సినిమాలో నటించడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఆ వెంటనే హిందీ సినిమాలోనూ ఛాన్స్ దక్కించుకుంది. ఒకానొక సమయంలో స్టార్ హీరోల సినిమాలకు సైతం డేట్లు ఇవ్వలేనంత బిజీగా పూజా హెగ్డే బిజీ బిజీగా సినిమాలు చేసింది. అంతటి క్రేజ్ ను దక్కించుకున్న పూజా హెగ్డే గత ఐదు సంవత్సరాల్లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. టాలీవుడ్‌లో ఈమె సినిమాలు చేయలేక పోయింది. ఈమె చేసిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విఫలం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర భాషల్లో ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టింది. అక్కడి సినిమాలు కూడా పూజా హెగ్డేకి అంతగా స్టార్‌డం తెచ్చి పెట్టలేదు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com